ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.18.09.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత 11 సంవత్సరాలలో బీహార్ లో అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం 14.85 లక్షల కోట్ల రూపాయలకు పైగా సహాయం అందించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.
2. ఉఝ్ నది బహుళార్ధసాధక ప్రాజెక్టు పునరుద్ధరణ వల్ల పంజాబ్, జమ్మూ కాశ్మీర్‌లలోని దేశ సరిహద్దు చొరబాట్లను అరికట్టవచ్చని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.
3. ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలో నిజం లేదని భారత ఎన్నికల కమిషన్ ఈరోజు స్పష్టం చేసింది.
4. ఈశాన్య రాష్ట్రాలు బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే 2-3 రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------------

**PM-SUSHILA KARKI**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేపాల్ నూతన ప్రధానమంత్రి సుశీలా కార్కిలు ఈరోజు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ చర్చ సందర్భంగా, ప్రధానమంత్రి కార్కి నరేంద్ర మోదీకి 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నేపాల్, భారత్ ల మధ్య శతాబ్దాల నాటి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కార్కి గుర్తు చేసుకున్నారు. కాగా నేపాల్‌లో తాజా రాజకీయ పరిణామాలను సుశీలా కార్కి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వివరించారు. ఈ

సందర్భంగా నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మంచి పొరుగుదేసంగా నేపాల్‌కు భారత్ మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు.

**NSD**

---------------------

**AMIT SHAH-BEGUSARAI**

గత 11 సంవత్సరాలలో బీహార్ రాష్ట్రానికి అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం 14.85 లక్షల కోట్ల రూపాయలకు పైగా సహాయం అందించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. రాష్ట్రంలోని బెగుసరాయ్‌లో ఈ రోజు జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2004 నుండి 2014 వరకు యుపిఎ ప్రభుత్వ హయాంలో బీహార్‌కు కేవలం 2.80 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే అందాయని ఆయన అన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా ప్రచారంపై రాష్ట్రీయ జనతాదళ్ కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఓటర్ల జాబితా నుండి ఏ భారతీయ పౌరుడి పేరును తొలగించబోమని ఆయన స్పష్టం చేశారు. దేశంలోకి చొరబడిన వారి నుంచి ఓటర్ల జాబితాను రక్షించడానికి ఈ ప్రత్యేక సవరణ ఒక ప్రక్రియ అని అమిత్ షా అన్నారు.

**S/B AMITH SHAH**

**NSD**

---------------------

**REV EC – GANDHI**

బీహార్ లో ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలో నిజం లేదని భారత ఎన్నికల కమిషన్ ఈరోజు స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ చెప్తున్నట్లు, ఆన్ లైన్ లో ఏ ఒక్క ఓటును తొలగించలేరని కమిషన్ పేర్కొంది. 2023లో, కర్ణాటకలోని అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల తొలగింపుకు కొన్ని విఫల ప్రయత్నాలు జరిగాయని, ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి కమిషన్ స్వయంగా ఎఫ్ఐఆర్ దాఖలు చేసిందని కమిషన్ పేర్కొంది. 2018లో బిజెపికి చెందిన సుభాద్ గుత్తేదార్, 2023లో కాంగ్రెస్‌కు చెందిన బిఆర్ పాటిల్ అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గెలిచారు. కాగా అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఆరు వేల ఓట్లు తొలగించారని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. న్యూఢిల్లీలోని పార్టీ

ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. సాఫ్ట్ వేర్ తారుమారు ద్వారా ఓటరు జాబితా నుండి పేర్లను తొలగించారని కూడా ఆరోపించారు.

**NSD**

---------------------

**BJP - RAHUL GANDHI**

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ పై పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బిజెపి ఆరోపించింది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకుడు అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ... ఏ సభ్యుడైనా ఆన్‌లైన్‌లో ఓట్ల తొలగింపు చేయలేరని కమిషన్ స్పష్టంగా చెప్పిందని అన్నారు. టూల్‌కిట్‌ల సహాయంతో రాహుల్ గాంధీ రాజ్యాంగ సంస్థలను ప్రశ్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పక్షపాతం లేకుండా పనిచేస్తోందని, రాహుల్ గాంధీ మాత్రం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు.

**S/B ANURAG TAKUR**

**NSD**

---------------------

**VAISHNAW-AI**

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (DPDP) నియమాలను ఖరారు చేసి, రాబోయే రోజుల్లో ప్రచురించడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ రోజు ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 కార్యక్రమంలో లోగో ఆవిష్కరించి కీలక కార్యకలాపాలను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఈ మొత్తం ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి చాలా కాలం పాటు 3,000 కంటే ఎక్కువ సంప్రదింపులు జరిగాయని మంత్రి తెలియజేశారు.

**S/B VAISHNAW**

----------------------------

**PUNJAB - JITENDER SINGH**

జమ్మూ కశ్మీర్ లోని కథువా జిల్లాలో ఉఝ్ నది బహుళార్థసాధక ప్రాజెక్టు పునరుద్ధరణ

పంజాబ్, జమ్మూ కాశ్మీర్‌లకు సరిహద్దు చొరబాట్లను అరికట్టడంతో సహా అనేక విధాలుగా సహాయపడుతుందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, సింధు జల ఒప్పందం ప్రకారం దీర్ఘకాలిక నీటి కొరతను పరిష్కరించడానికి మన దేశానికి కేటాయించిన రావి, బియాస్, సత్లూజ్ వంటి తూర్పు నదుల జలాల వినియోగాన్ని పెంచుతుందని ఆయన అన్నారు. దీని ద్వారా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్, జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా, కథువాలలో దాదాపు 90 వేల హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు లభిస్తుందని అన్నారు.

**NSD**

---------------------

**PIYUSH - IP CHATBOT**

ఐపీ సారథి చాట్‌బాట్ ను, AI/ML ఆధారిత అడ్వాన్స్‌డ్ ఇమేజ్ సెర్చ్ టెక్నాలజీని ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తైందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ప్రతి ఆవిష్కర్తకు, స్టార్టప్ లకు, MSME లకు వేగవంతమైన, సరసమైన భవిష్యత్తు అందించడానికి సిద్ధంగా ఉన్న IP యాక్సెస్ కోసం మన దేశ మేధో సంపత్తి పరిస్థితిని మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు ఈ ఆవిష్కరణ అనుగుణంగా ఉందని గోయల్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

---------------------

**UPSC AI**

వివిధ పరీక్షల సమయంలో అభ్యర్థుల ధృవీకరణను వేగవంతం చేయడానికి కృత్రిమ మేధ ఆదారిత ముఖ చిత్ర నిర్ధారణ సాంకేతిక పరిజ్ఞాన టెక్నాలజీని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC) విజయవంతంగా పరీక్షించింది. ఈ పైలట్ కార్యక్రమాన్ని గురుగ్రామ్‌లో ఒక పరీక్షా కేంద్రాలలో ఈ నెల 14న జరిగిన NDA, NA II పరీక్ష, CDS II పరీక్షల సమయంలో పరీక్షించారు. అక్కడ అభ్యర్థుల ముఖ చిత్రాలను వారి రిజిస్ట్రేషన్ ఫారాల్లో సమర్పించిన ఛాయాచిత్రాలతో డిజిటల్‌గా సరిపోల్చారు.

**NSD**

-----------------------

**CHALO JEETE HAIN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజును పురస్కరించుకుని జాతీయ అవార్డు గెలుచుకున్న లఘు చిత్రం "చలో జీతే హై" దేశవ్యాప్తంగా లక్షలాది పాఠశాలలు, దాదాపు 500 సినిమా హాళ్లలో ఈ రోజు ప్రదర్శిస్తున్నారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ జీవితంలోని ఒక చిన్ననాటి సంఘటనను చిత్రీకరించారు. ఈ చిత్రం స్వామి వివేకానంద తత్వశాస్త్రంతో బాగా ప్రభావితమై, నారు అనే చిన్న బాలుడు –తన చిన్న ప్రపంచంలో మార్పు తీసుకురావడానికి చేసే కృషే ఈ కథా వస్తువు.

**NSD**

---------------------

**AKASHVANI SWACHHATA PLEDGE**

సేవా పఖ్వాడాలో భాగంగా న్యూఢిల్లీలోని ఆకాశవాణి ప్రాంగణంలో ఈరోజు స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ ఆకాశవాణి అధికారులు, సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. సంవత్సరానికి 100 గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా నిన్న ప్రారంభమైన సేవా పఖ్వాడ అక్టోబర్ 2, గాంధీ జయంతి వరకు కొనసాగుతుంది.

**NSD**

---------------------

**IMD WEATHER**

ఈశాన్య రాష్ట్రాలు, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే రెండు నుండి మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లోని దక్షిణ రాష్ట్రాలలో రేపటి వరకు ఇదే పరిస్థితి ఉంటుందని తెలియజేసింది.

అండమాన్ నికోబార్ దీవులలో వచ్చే ఐదు నుండి ఆరు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**--------------------**

**GAURAV EP I**
**18.9.25**

**PIYUSH - IP CHATBOT**

Union Minister of Commerce and Industry Piyush Goyal informed that today marks one year of the launch of IP Saarthi Chatbot and AI/ML-based Advanced Image Search technology. In a social media post, Mr Goyal said that the innovation aligns with Prime Minister Narendra Modi’s vision of transforming India’s Intellectual Property landscape for a faster, fairer and future-ready IP access for every innovator, startup and MSME. He added that with millions of users benefiting, these platforms are further strengthening India’s innovation ecosystem which is critical in the nation’s journey towards becoming a Viksit Bharat.
**<><>Rishu/1731 hrs**

**GAURAV EP I**
**18.9.25**
**UPSC AI**

Union Public Service Commission (UPSC) has successfully conducted a pilot programme to test AI-enabled facial authentication technology for swift and secure candidate verification during various examinations. The pilot programme was conducted during the NDA and NA II EXAMINATION and CDS II EXAMINATION, held on 14th of this month. The pilot was carried out at select centres in Gurugram, where candidates’ facial images were digitally matched with the photographs submitted in their registration forms. The new system reduced verification time to an average of just 8 to

10 seconds per candidate. Highlighting the cutting edge technology adopted by UPSC in a social media post, UPSC Chairman Dr. Ajay Kumar said that the process was smooth and seamless which is a step towards smarter, secure, and efficient exams. This initiative was undertaken in collaboration with the National e-Governance Division. It seeks to strengthen the integrity of the examination process and enhance the ease of entry for candidates at examination centres.

**<><>Arzoo/Suparna/1626 hrs**

**DP-II 18.09.2025**

**PM-SUSHILA KARKI**

India's Prime Minister Narendra Modi and newly appointed Prime Minister Sushila Karki held a telephonic conversation today. During the talks, Prime Minister Karki extended her best wishes to her Indian counterpart on the occasion of his 75th birthday. She also recalled the centuries-old friendly relations between Nepal and India and briefed Prime Minister Modi on the latest political developments in Nepal.

In response, the Indian Prime Minister congratulated Prime Minister Karki on her appointment to the post of Prime Minister of Nepal and pledged the continued support of India to Nepal as a good neighbour in the days to come.He conveyed heartfelt condolences on the recent tragic loss of lives and reaffirmed India's steadfast support for her efforts to restore peace and stability.

During the conversation between the heads of government of the two close neighbours, matters relating to Nepal-India relations, issues of bilateral interest, and mutual concerns were discussed. PM Modi also extended warm greetings to people of Nepal on their National Day tomorrow.

**<><>SWETA SINGH/KATHMANDU/MAIL/1347 HRS**

**MANOGYAN DP-I**

**18.09.2025**

**BJP - RAHUL GANDHI**

The BJP has accused Congress leader Rahul Gandhi of repeatedly making incorrect and baseless allegations against the Election Commission.

Addressing a press conference at Party headquarters in New Delhi, Senior BJP leader Anurag Thakur said that the Commission has clearly stated that no deletion of votes can be done online by any member. He alleged that by taking help from toolkits, Mr Gandhi constantly questions and undermines the constitutional institutions. Mr Thakur asserted that the Election Commission is functioning without bias and alleged that Mr Gandhi is weakening democracy and misleading citizens.

(**Byte - Anurag Thakur)**

**<><>DIPENDRA/1332**

**MANOGYAN DP-I**

**18.09.2025**

**REV EC - GANDHI**

The Election Commission today said that the allegations made by Congress leader Rahul Gandhi on the deletion of votes are incorrect and baseless. The commission said, no deletion of any vote can be done online by any member of the public, as misconceived by Mr Gandhi. The commission stated that in 2023, certain unsuccessful attempts were made for the deletion of electors in Aland Assembly Constituency of Karnataka and an FIR was filed by the commission itself to investigate the matter. As per records, Aland Assembly Constituency was won by Subhadh Guttedar of BJP in 2018 and B R Patil of the Congress in 2023.

Earlier, Rahul Gandhi had claimed that atleast six thousand votes had been deleted in the Aland Assembly constituency. Addressing a press conference at the party’s headquarters in New Delhi, Mr Gandhi also alleged that names were deleted from voter rolls through software manipulation.

<><>ANKIT/DIPENDRA/1314

**GAURAV EP-I**

**18.09.2025**

**AKASHVANI SWACHHATA PLEDGE**

Swachhata Pledge was today organized at the premises of Akashvani, New Delhi as part of the on-going Seva Pakhwada. Director General of Akashvani, Rajeev Kumar Jain administered swachhata pledge to the officers and staff of Akashvani. He appealed to them to devote 100

hours per year, to voluntarily work for cleanliness. In the pledge it was emphasized to neither litter nor let others litter, while encouraging other persons to take this pledge for ensuring cleanliness. The Seva Pakhwada which began yesterday on the occasion of Birthday of Prime Minister Narendra Modi will continue till 2nd October, Gandhi Jayanti.

**<><>ADARSH/1522 HRS**

**MANOGYAN DP-1**
**18.09.2025**
**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Parts of Northeastern states, Bihar, Uttar Pradesh, Uttarakhand, Madhya Maharashtra and Sub Himalayan West Bengal during the next two to three days. Similar conditions are expected over Southern states over Andhra Pradesh, Coastal Karnataka, Kerala, Tamil Nadu, Puducherry and Karaikal till tomorrow. The Met Department has also predicted thunderstorms accompanied with lightning and gusty winds at isolated places over Andaman and Nicobar Islands for next five to six days.

**<><>ROHAN/AMAN/1305HRS**

**GAURAV :: LAXMI EP-I**
**18.09.2025**
**AMIT SHAH-BEGUSARAI**

Senior BJP leader and Union Home Minister Amit Shah today said that the NDA government has provided Bihar with assistance of more than 14.85 lakh crore rupees over the past 11 years for development projects and works. Addressing a meeting of BJP leaders and workers in Begusarai, he said that during the UPA government’s tenure from 2004 to 2014, Bihar had received only 2.80 lakh crore rupees. Mr. Shah said that the Rashtriya Janata Dal and the Congress are trying to mislead people over the Special Intensive Revision (SIR) campaign. He clarified that the name of no Indian citizen will be removed from the voter list. Mr. Shah said that the SIR is an exercise to free the electoral rolls from infiltrators.

The senior BJP leader asserted that infiltrators will not be allowed to vote under any circumstances, as this is the BJP’s firm commitment. He

further said that RJD and Congress, due to their vote-bank politics, are opposing the removal of infiltrators from the electoral rolls. Earlier in the day, Mr. Shah arrived in Begusarai, where he participated in a meeting held at the Refinery Township ground. Besides Begusarai, leaders and workers from a total of 10 districts-Patna Rural, Patna Metropolitan, Barh, Nalanda, Sheikhpura, Munger, Jamui, Lakhisarai, and Khagaria-also attended.

Union ministers, MPs, MLAs, MLCs, and party functionaries at various levels were present in the meeting. The meeting was convened to prepare for the upcoming elections and to strengthen the party organization. Mr. Shah urged the workers to remain active down to the booth level. Mr. Shah also addressed party workers and leaders at Dehri on Sone in Rohtas district earlier in the day.

**<>DHARMENDRA/PATNA/MAIL/1757 HRS**

**GAURAV :: LAXMI EP-I**

**18.09.2025**

**PUNJAB - JITENDER SINGH**

Union Minister of State in the Prime Minister's Office, Dr Jitendra Singh said that the revival of Ujh River Multipurpose Project in Kathua district would benefit Punjab and Jammu and Kashmir in many ways including curbing cross-border infiltration.

He said after the completion of the project, it would enhance utilization of waters of Eastern Rivers like Ravi, Beas and Sutlej, allotted to India as per the Indus Water Treaty to address chronic water shortages. He said this would facilitate irrigation of nearly 90,000 hectares of agricultural land in Gurdaspur and Pathankot in Punjab and Samba and Kathua in Jammu and Kashmir.

Dr Singh said that at present, the uncontrolled flow of water is causing damage to farmland and BSF establishments during natural disasters like the recent spate of floods in Punjab. At the same time, it is also providing vulnerable entry points for infiltration.

The Minister was speaking to media during his visit to the flood-hit parts of Pathankot on the second day of his tour to the affected areas. He visited some affected villages in Pathankot and met the flood victims. He assured that compensation would be provided for damages suffered by their houses and shops.

**<>Rajesh Bali/Jalandhar/MAIL/1622 HRS**